పట్టణ సీఐగా రాజారెడ్డి

బైంసా, జనవరి, 17 : పట్టణ సీఐగా రాజారెడ్డి బుధవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన జగిత్యాల డీసీఆర్ నుంచి బదిలీపై వచ్చారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కుంటాల, జనవరి, 17 : మండలంలోని కల్లూరు వాగు నుంచి బుధవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని తహసీల్దార్‌కు అప్పంగించినట్లు ఎస్ఐ హన్మండ్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

కుంటాల, జనవరి, 17 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని ఎస్ఐ హన్మండ్లు సూచించారు. బుధవారం కల్లూరుకు చెందిన విద్యార్థులకు డ్రగ్స్ వాడితే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే మత్తుకు బానిస అవుతారని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలపై అవగాహన పెంచుకొని ప్రజలకు వాటి పరిస్థితి గురించి వివరించాలని ఎస్ఐ తెలిపారు.

జడ్పీ సీఈవోకు వినతి

నిర్మల్ టౌన్, జనవరి 17: జిల్లాలో వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు జీపీఎఫ్ వచ్చిన ప్రపోజల్ వెంటనే చెక్కులను అంద విధంగా చూడాలని యూటీఎఫ్ జల్లా నాయకులు బుధవారం జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో సీఈఓను కలిసిన వారు ఉపాధ్యాయుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి శంకర్, పెంట అశోక్, మోహన్ ఉన్నారు.

పరామర్శ

సోన్, జనవరి 17: నిర్మల్ మండలం అనంతపేట్ గ్రామానికి చెందిన పోలీసు బుచ్చన్న ఇటీవల మృతి చెందాడు. బుధవారం నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి వారి ఇంటికెళ్లి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన అడ్డిగా బోసు బైక్‌పై నుంచి ఇటీవల ప్రమాదవశాత్తు పడడంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట గ్రామసర్పంచ్ విజయ అశోక్, ఎంపీటీసీ విలాస్, మాజీ ఎంపీటీసీ పంతులు, నీలాయిపేట్ సర్పంచ్ సూరపు సాయన్న, ఉపసర్పంచ్ పోశెట్టి, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీరు కావాలనిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
సంప్రదించండి: 91827 77676, 91827 77679, 91827 77671, 91827 77677

కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

నిర్మల్ టౌన్, జనవరి 17: జిల్లాలో కందుల కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కందుల కొను గోళ్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 9,186 ఎకరాల్లో 18,352 మంది రైతులు కంది పంట ను సాగు చేశారని తెలిపారు. ఈ కందులు మార్కెట్‌కు వస్తున్నందున జిల్లాలో భైంసా, నిర్మల్, కుభీరు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మార్క్‌ఫెడ్ ద్వారా వసతులు కల్పించాలని కోరారు. మార్క్‌ఫెడ్ అధికారులు నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీవో శ్రీనివాస్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్, మార్కెటింగ్ అధికారి హైమద్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్ తదితరుల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

ప్రతి ఒక్కరూ ఓటును కలిగి ఉండాలి

- ఎంపీడీవో మోహన్

దిలావర్‌పూర్ జనవరి 17: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును కలిగి ఉండి ఉండాలని ఎంపీడీవో మోహన్ సూచించారు. బుధవారం మండలంలోని న్యూలోలం గ్రామంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు వేసిన ముగ్గులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో ఓటు హక్కు చాలా విలువైనదని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవిత, సిర్గాపూర్ సర్పంచ్ గంగారెడ్డి, ఈజీఎస్ ఎపీవో దివ్యారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రావన్ కుమార్,అంగన్‌వాడీ టీచర్లు, కళావతి,ఐకేపీ స్థానిక సీసీ రాణి, రేషన్ డీలర్ కె. చిన్నయ్య, ఆశ వర్కర్ లలిత, నాయకులు స్వామిగౌడ్, ఓడ్నం కృష్ణ, మహేశ్ తదితరులు ఉన్నారు.

దిలావర్‌పూర్: న్యూలోలంలో ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

- ఓటరు అవగాహన 2కే రన్

లక్ష్మణచాంద, జనవరి 17: ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ, సిస్టమేటిక్ ఓటరు ఎడ్యుకేషన్ అండ్ పార్టిసిపేషన్ కార్యక్రమంలో భాగంగా ఉన్న తాధికారుల ఆదేశాలతో 2కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి మండల కేంద్రంలోని ఎస్‌వీజీ డిగ్రీ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఎంపీడీవో శేఖర్, వివిధ గ్రామాల బీఎల్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : 2కే రన్‌లో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది

- 2కె రన్‌ను విజయవంతం చేయాలి

మామడ,జనవరి17: మండల కేంద్రంలో గురువారం నిర్వహించే 2కేరన్ విజయవంతం చేయాలని తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేశ్ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయ ఎక్స్‌రోడ్డు వరకు 2కే రన్ ఉంటుందని, యువకులు, బీఎల్‌వోలు,గ్రామపంచాయతీ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

బాధ్యతగా విధులు నిర్వహించండి

- వృథా ఖర్చులను తగ్గించుకోండి
- పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచండి
- మున్సిపల్ కార్యాలయ తనిఖీల్లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ అర్బన్, జనవరి 17: నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, కింది స్థాయి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని ప్రతీ శాఖను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా శాఖల రికార్డులను తనిఖీ చేశారు. పట్టణంలోని 42 వార్డులను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది సక్రమంగా సమయపాలన పాటించే విధంగా విధులు నిర్వహించాలని అకౌంటింగ్ సెక్షన్ సిబ్బంది అనవసరపు ఖర్చులను తగ్గించాలని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలని రాజకీయ నాయకులు ఒత్తిళ్లకు గురికావద్దని చెప్పారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన వారిని తిరిగి విధుల్లో చేరేలా చూడాలన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్‌ను మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ గండ్రత్ ఈశ్వర్ పూలమొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. చైర్మన్ వెంట కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

నిర్మల్ అర్బన్ : రికార్డులను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

ఎస్టీయూ రాష్ట్ర గిరిజన కమిటీ కన్వీనర్‌గా గోవింద్

నిర్మల్ అర్బన్, జనవరి 17: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గిరిజన విభాగం కన్వీనర్‌గా జిల్లాకు చెందిన భుక్య గోవింద్ నాయక్ నియామకమయ్యారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పర్వత రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందానికి ధన్యవాదాలు తెలిపారు.

19న లూయీ బ్రెయిలీ జయంతి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి,17: 19న అంధుల కోసం ప్రత్యేక లిపిని కనుగొన్న లుయీ బ్రెయిలీ 215వ జయంతిని నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎర్రపత్తి రమేశ్ తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని అంధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దరఖాస్తు చేసుకోండి

నిర్మల్ టౌన్, జనవరి 17: జిల్లాలో మైనా రిటీ సంక్షేమశాఖ ద్వారా నిర్వహించబడుతున్న గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మోహన్‌సింగ్ తెలిపారు. దరఖాస్తు ఫారాలు ఈనెల 18 నుంచి వచ్చే నెల 6 వరకు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడుతుందన్నారు. నిర్మల్, ఖానాపూర్ బాలుర, బాలికల కళాశాలలో ఇంటర్‌తో పాటు ఐదో తరగతిలో ప్రవేశాల కోసం వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు డయల్ యువర్ డీఎం

భైంసా, జనవరి, 17 : పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం అమృత ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4నుంచి 5 గంటల వరకు 9959226005కు సమస్యలను, అమూల్యమైన సలహాలను తమ దృష్టికి తీసుకరావాలని ఆమె కోరారు.

నేడు చెక్కుల పంపిణీ

కుంటాల, జనవరి, 17: ముథోల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేస్తామని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై చెక్కులను పొందాలని సూచించారు.

చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం

ఖానాపూర్ టౌన్, జనవరి 17: చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా బాలల సంరక్షణ అధికారి దేవి మురళి హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా బుధవారం ఖానాపూర్ పట్టణంలో సిమెంట్ బ్రిక్స్, ఇటుక బట్టీలు తదితర ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. బాలలను పనిలో పెట్టుకుంటే జరిగే పరిణమాలు, బాలల చట్టాలపై ఆయా యజమానులకు అవగాహన కల్పించారు. బాలకార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే 1098కి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్మైల్ టీం ఇన్‌చార్జి ఎస్ఐ అశోక్, చిన్నయ్య, షౌకత్, నరేశ్, వజ్రమ్మ, 1098 జిల్లా కోఆర్డినేటర్ నల్ల గంగాధర్, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ సుప్రియ, నవీన్ తదితరులు ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాపాలన దరఖాస్తులకు అవకాశం ఇవ్వండి


పెంబి : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

పెంబి, జనవరి 17: ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీల పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పలు కుటుంబాలు, మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లోని పలువురు కుటుంబాలు దరఖాస్తు చేసకోలేదని వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఆయన అధికారులను కోరారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- కలెక్టర్,ఎంపీడీవోలకు సర్పంచ్‌ల వినతి

నిర్మల్ టౌన్, జనవరి 17 : జిల్లాలోని ఆయా గ్రామపంచాయతీల్లో పని చేసిన సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్పంచుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ అశీష్ సంగ్వాన్‌కు వినతిపత్రం అందించారు. ఆయా గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం ద్వారా నిర్వహించబడిన పనులను పూర్తి చేసి నప్పటికీ ఏడాదిన్నరగా నిధులు రావడం లేదని దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అదేవిధంగా సర్పంచ్‌ల పదవీకాలం పొడిగించాల ని కోరారు. ఇక్కడ జిల్లా ఉపాధ్యక్షుడు వీరేశ్, సర్పంచ్‌లు భూమేశ్, రాజేందర్, దత్తు, ముత్యం,బాపు రెడ్డి, హన్మగౌడ్‌లు పాల్గొన్నారు.

- ముథోల్‌లో..

ముథోల్, జనవరి, 17 : పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ముథోల్ మండల సర్పంచ్‌లు ఎంపీడీవో సురేశ్‌బాబుకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేసిన బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. 31 లోపు బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ రాజేందర్, రాజేందర్‌రెడ్డి, విజేష్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉన్నారు.

- భైంసాటౌన్‌లో..

భైంసాటౌన్, జనవరి, 17: పెండింగ్ బిల్లులు చెల్లింపులకు కృషి చేయాలని బుధవారం సర్పంచ్‌లు ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కొన్ని నెలల నుంచి ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదని, దీంతో సర్పంచ్‌లు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సర్పంచ్‌లు మారుతి, రాజు, వినోద్, నాయకులు చంద్రకాంత్, రాజేందర్ ఉన్నారు.

- మామడలో..

మామడ,జనవరి17: గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఈనెల 31తో ముగియనున్న నేపథ్యంలో సర్పంచ్‌ల పదవీ కాలాన్ని పెంచాలని ఎంపీడీవో రమేశ్‌కు మండల సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినతిప్రతం అందజేశారు. సంఘం అధ్యక్షుడు భూమేశ్వర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నిర్మల్ టౌన్ : కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు

యువత క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే

ముథోల్, జనవరి, 17 : యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం ముథోల్‌లోని జడ్పీ హెచ్ఎస్ మైదానంలో ముథోల్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అనంతరం గెలుపొందిన మదీనా టీంకు బహుమతులతో పాటు రన్నర్‌కు నిలిచిన జై శ్రీరాం టీంకు బహుమతులు అందజేశారు. ఈయ న వెంట ఎంపీటీసీ భూ మేష్, సొసైటి డైరెక్టర్ సుదర్శన్, ముథోల్ మండల అధ్యక్షులు కోరి పోతన్న, ముథోల్ మండల ఇన్‌చార్జి రమేశ్, నాయకులు ధశరథ్, శ్రీనివాస్‌తో పాటు యువకులు, తదితరులు ఉన్నారు.

గెలుపొందిన టీంకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

దుండగులను కఠినంగా శిక్షించాలి

ఆర్డీవో సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

భైంసా, జనవరి, 17: తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ విగ్రహాన్ని హైదరాబాద్ శేరిలింగంపల్లిలో ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పట్టణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి అమ్ముల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏవో రవికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని త్యాగం చేసి రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సారు విగ్రహాన్ని ఎవరూ ధ్వంసం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో బెజ్జంకి రవీంద్రచారి, కొత్తపల్లి శ్రీనివాస్, ప్రకాశ్, లింగంచారి, తదితరులు ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జనవరి, 17: విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగ సంఘ భవనంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. పదవీ విరమణ తర్వాత విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. ఇందులో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నాగనాథ్, కార్యదర్శి సక్కెర భాస్కర్, కుంట రాజలింగు, పొంద్రు రమేశ్, డా. పోశెట్టి, దత్తాత్రి, మోహిన్, డా.దామోదర్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

భరోసా సెంటర్‌లో ఉద్యోగ నియామకాలు

- కాంట్రాక్టు ప్రాతిపదికనకు దరఖాస్తుల ఆహ్వానం

నిర్మల్ అర్బన్, జనవరి 17 : జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన రిస్పిషనిస్టు (1), సపోర్ట్ పర్సన్(2) ,లీగల్ సపోర్టు పర్సన్ (1)ఏఎన్ఎం (1)పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఏడాదిపాటు పని చేయడానికి ఆసక్తి గల మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. రిసెప్షనిస్టుకు ట్యాలీ ఈఆర్‌పీ, ఏదైనా అకౌం టింగ్ సాఫ్ట్ వేర్ 24 నెలల అనుభవం, వయస్సు 25-35 ఏండ్ల మధ్య ఉండాలని, సపోర్ట్ పర్సన్‌కు విద్యార్హత పీజీ ఇన్ సోషల్ వర్క్/ చైల్డ్ డెవలప్‌మెంట్/సైకాలజీ. చైల్డ్ సంస్థల్లో చేసిన అనుభవం వయస్సు 25-35 మధ్య ఉండాలి. లీగల్ సపోర్ట్ పర్సన్ విద్యార్హత ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, న్యాయవృత్తిలో అనుభవం, వయస్సు 25-40 ఏళ్ల మధ్య ఉండాలి. ఏఎన్ఎం విద్యార్హత బీఎస్సీ నర్సింగ్‌లో 24 నెలల అనుభవం, వయస్సు 25-40 ఏళ్ల లోపు ఉండాలని పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 25 లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించాలని మరిన్ని వివరాలకు షీటీం ఎస్సై (871265 9550)ను సంప్రదించాలన్నారు.

అర్హులందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

నిర్మల్ టౌన్, జనవరి 17: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు జిల్లాలో అర్హులైన వారికి ఇండ్ల స్థలాలను ఇచ్చి రూ. 5లక్షల ఆర్థిక సాయాన్ని అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూతన్‌కుమార్ అన్నారు. బుధవారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు, రూ. 5లక్షల ఆర్థికసాయం అందిస్తామని ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందన్నారు. పేద ప్రజలు ప్రజాపాలనలో సమర్పించారని వెంటనే అర్హులైన వారికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వంద శాతం ఇంటి పన్నులు వసూల్ చేయాలి

పెంబి, జనవరి 17: ప్రతి గ్రామంలో వందశాతం ఇంటి పన్నులు వసులు చేయాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి

కుభీర్, జనవరి 17 : మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు తమను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో లింబాద్రికి వినతిపత్రం అందజేశారు. ఈనెల31తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండడంతో సర్పంచ్‌ల మండల ఫోరం అధ్వర్యంలో తీర్మానం చేసి ఈనిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.

ఆర్మీ అధికారుల మెప్పు

కుంటాల, జనవరి, 17: ఇటీవల హైదరాబాద్‌లో చైనా మాంజా దారం చుట్టుకొని మెడ కోసుకుపోయి ఒక సైనికుడు మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రమాదం జరిగిన ఘటనా స్థలంలో మండలంలోని విట్టాపూర్ గ్రామానికి చెందిన శంకర్‌గౌడ్ ఆ సైనికున్ని ఆటోలో ఆసుపత్రికి తరలించాడు. ఆపదలో ఉన్న సైనికుడ్ని ఆసుపత్రికి తరలించిన శంకర్ గౌడ్‌ను ఆర్మీ అధికారులు ఎల్‌టీ కల్నల్ బాలక్రిష్ణన్, సబ్ ఎస్ నాయక్, ఎన్‌బీ సబ్‌ఎంకే. నాయక్, ఎన్‌కే జయరాం ఇంటికి వెళ్లి అభినందించారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

నిర్మల్ టౌన్, జనవరి 17: దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి పెంచుతామన్న పెన్షన్‌ను దివ్యాంగ పునరావాస అభివృద్ధి సంస్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సట్టి సాయన్న అన్నారు. బుధవారం నిర్మల్‌లో జిల్ల కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతినెలా సదరం క్యాంపులు నిర్వహించి అర్హులైన వారికి ధ్రువీకరణపత్రాలు అందజేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు సాయన్న, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ త్వరితగతిన పూర్తి చేయాలి

భైంసా, జనవరి, 17: సీఎంఆర్ త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి సీఎంఆర్ అప్పజెప్పడానికి ఈ నెల 31వరకు సమయం ఉందన్నారు. ఈయన వెంట డీటీ అశోక్, సిబ్బంది ఉన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

నిర్మల్ అర్బన్, జనవరి 17 : నిర్మల్ పట్టణంలోని అతి ప్రాచీన పుణ్య క్షేత్రమైన లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపును బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు. మూడు నెలలకు సంబంధించిన ఈ హుండీ లెక్కింపులో రూ.3,18,053 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో రంగు రవికిషన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, దేవేందరన్‌గౌడ్, జాప అనిల్, గంగాధర్, రాజేశ్వర్ భక్తలు తదితరులు ఉన్నారు.

నిరాశ్రయ కుటుంబానికి రేకుల షెడ్డు నిర్మాణం

భైంసాటౌన్, జనవరి, 17 : మండలంలోని కామోల్ గ్రామానికి చెందిన దుర్పతబాయి గత నెల సిలిండర్ పేలిన ఘటనలో సజీవ దహనమై మృతి చెందింది. దాంతో కుటుంబసభ్యులకు దుస్తులతో పాటు ఆహార సామగ్రి కూడా లేకుండా పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న మోహన్ రావు పటేల్ ట్రస్ట్ ఫౌండర్ మోహన్ రావు పటేల్ కుటుంబసభ్యులకు నెల రోజులకు సరిపడే ఆహార సామగ్రితో పాటు, ఇంటి షెడ్డును నిర్మించి ఇచ్చారు. నిర్మాణం పూర్తి చేసుకున్న షెడ్డులో బుధవారం మోహన్ రావు పటేల్ సమక్షంలో గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.